బాలికపై లైంగిక దాడి

వివాహితునిపై పోక్సో కేసు

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఉంగుటూరు మండలంలోని ఓ దెల్టా గ్రామంలో చేపల చెరువు గట్టున కాపలా ఉండే కుటుంబానికి చెందిన ఏడేళ్ల బాలికపై ఓ వివాహితుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేశారు. బాలిక పక్క చెరువు కాపలాదారుడు వివాహితుడైన రాజు బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు బాధితురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏలూరు డిఎస్‌పి డి.శ్రావణ్‌కుమార్ సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించి బాధిత కుటుంబం నుంచి వివరాలు సేకరించారు. దాడికి పాల్పడిన వివాహితుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డిఎస్‌పితో పాటు నిడమర్రు సిఐ ఎం.వి.సుభాష్, చేబ్రోలు ఎస్ఐ సూర్యభగవాన్ పాల్గొన్నారు.

'సహకారం'లో త్రిసభ్య కమిటీలే..!

- వారం, పది రోజుల్లో కమిటీలు ప్రకటించనున్నట్లు సమాచారం
- ఆప్కాబ్, డిసిసిబి ఛైర్మన్ల ప్రకటనతో ఎన్నికలు లేనట్లే
- సహకార సంఘాల్లో పదవులపై నాయకుల్లో ఉత్కంఠ
- ప్రభుత్వానికి చేరిన రెండు జిల్లాల్లోని 281 సంఘాల త్రిసభ్య కమిటీల జాబితా
- జనసేన గెలిచిన నియోజకవర్గాల్లో చెరి సగం పదవులు
- టిడిపి ఎంఎల్ఎలు ఉన్నచోట్ల 60:40 ప్రాతిపదికన కేటాయింపులు

ప్రజాశక్తి – ఏలూరు ప్రతినిధి

ఆప్కాబ్, డిసిసిబి ఛైర్మన్లను నామినేటెడ్ ప్రాతిపదికన నియమించడంతో సహకార సంఘాలకు సైతం ఎన్నికలు లేనట్లేనని తేలిపోయింది. సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీలను నియమించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే త్రిసభ్య కమిటీలకు సంబంధించిన నాయకుల జాబితా ప్రభుత్వం వద్దకు చేరినట్లు తెలుస్తోంది. వారం, పది రోజుల్లో సహకార కమిటీల నియామకంపై ప్రకటన వచ్చే అవకాశం ఉన్నట్లు కూటమి నాయకులు చెబుతున్నారు. ఏలూరు జిల్లాలో 159, పశ్చిమగోదావరి జిల్లాలో 122 మొత్తం 281 సహకార సంఘాలు ఉన్నాయి. రైతులకు రుణాలు ఇవ్వడంతోపాటు వ్యవసాయానికి సాయం అందించడంలో గ్రామాల్లో సహకార సంఘాల పాత్ర ఎనలేనిది. గతంలో సహకార సంఘాలకు నిర్ణీత గడువు ప్రకారం ప్రభుత్వం

ఉంగుటూరు మండలం నారాయణపురంలోని సొసైటీ

ఎన్నికలు నిర్వహించేది. 2013 జనవరిలో అప్పటి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించింది. 2018 జనవరిలో పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. మరో ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో అప్పట్లో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా పాలకవర్గాల పదవీకాలం పొడిగించింది. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చింది. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తుందని అంతా భావించారు. అందుకు విరుద్ధంగా ప్రతి సహకార సంఘానికీ త్రిసభ్య కమిటీని నియమించింది. డిసిసిబి, డిసిఎంఎస్‌లకు కమిటీలనే నియమించింది. సహకార సంఘాలకు ఒకరు అధ్యక్షుడు, ఇద్దరు సభ్యులను నియమించి ముందుకు సాగింది. వైసిపి ఐదేళ్ల పాలనలో త్రిసభ్య కమిటీలే కొనసాగాయి.

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు సంకేతాలు ఇచ్చింది. అప్పటి వరకూ అధికారులు ఇన్‌ఛార్జులుగా నియమించింది. ఏడాది తర్వాత ఇప్పుడు ఎన్నికలు నిర్వహించకుండా త్రిసభ్య కమిటీలను నియమించేందుకు సిద్ధమైంది. డిసిసిబి, డిసిఎంఎస్‌లకు ఛైర్మన్లను ప్రకటించింది. కొద్దిరోజుల్లో సభ్యులను కూడా నియమించనున్నారు. అదే సమయంలో సహకార సంఘాల త్రిసభ్య కమిటీలను ప్రకటించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

పదవుల పంపకం పూర్తి.. జాబితాలు ప్రభుత్వానికి చేరిక

రెండు జిల్లాల్లో 281 సహకార సంఘాలు ఉన్నాయి. త్రిసభ్య కమిటీలను నియమిస్తే 843 మంది నాయకులకు పదవులు దక్కనున్నాయి. టిడిపి, జనసేన, బిజెపి సహకార సంఘాల పదవులకు సంబంధించి ఒక అంగీకారానికి వచ్చి జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించినట్లు తెలిసింది. రెండు జిల్లాల పరిధిలో ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, భీమవరం, నరసాపురం, పోలవరంలో జనసేన ఎంఎల్ఎలు ఉన్నారు. కైకలూరులో బిజెపి ఎంఎల్ఎ గెలిచారు. టిడిపి ఎంఎల్ఎలు ఉన్నచోట్ల 60 శాతం సహకార సంఘాల పదవులు టిడిపికి, 40 శాతం జనసేన, బిజెపికి ఇచ్చేటట్లు అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది. జనసేన ఎంఎల్ఎలు ఉన్నచోట మాత్రం చెరి సగం ఇచ్చుకునేలా అంగీకారం కుదిరినట్లు తెలిసింది. ఉంగుటూరు నియోజకవర్గంలో మొత్తం 17 సొసైటీలు ఉండగా అధ్యక్ష పదవులు టిడిపికి ఎనిమిది, జనసేనకు ఎనిమిది, బిజెపికి ఒకటి ఇచ్చేవిధంగా జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు సమాచారం. సహకార సంఘాలకు ఎన్నికలు లేకుండా త్రిసభ్య కమిటీలను నియమించనున్నట్లు తేలిపోవడంతో కూటమి నాయకులు పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా త్రిసభ్య కమిటీలను నియమించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జిఒ 117ను తక్షణం రద్దు చేయాలి

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్

డిఇఒ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల ధర్నా

ప్రజాశక్తి – ఏలూరు అర్బన్

డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నేతలు

ఉపాధ్యాయుల బదిలీల చట్టంలో ఉన్న అసంబద్ధాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం స్థానిక డిఇఒ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ధర్నాకు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రవికుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్య పరిరక్షణ కోసం యుటిఎఫ్ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందన్నారు. జిఒ 117ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం దాని రద్దు చేయకుండా ఎలాంటి ప్రత్యామ్నాయ జిఒను విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. జిఒ 117కు బదులు మరో జిఒను తక్షణమే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలల్లో 1:20 నిష్పత్తిలో, ఉన్నత పాఠశాలలో 1:45 నిష్పత్తిలో పోస్టులను కేటాయించాలని, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు బి.సుభాషిణి, మనోహరకుమార్ మాట్లాడుతూ టీచర్ల డిమాండ్లన్నీ సమంజసమైనవని, వాటిని వెంటనే నెరవేర్చాలని, లేనిపక్షంలో ఈనెల 25న రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెఎసి ఛైర్మన్ చోడగిరి శ్రీనివాస్, సెక్రెటరీ జనరల్ నెర్సు రామారావు పాల్గొని జెఎసి తరుపున మద్దతు ప్రకటించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లెనిన్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ ముస్తఫాఆలీ, సహాధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, కోశాధికారి జివి.రంగమోహన్, పలువురు జిల్లా కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ఆఫీసర్ల వంటావార్పు

15వ రోజు కొనసాగిన సమ్మె

ప్రజాశక్తి – ఏలూరు అర్బన్



వంటావార్పు చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ఆఫీసర్లు

ఎనిమిది నెలల పెండింగ్ ఇన్సెంటివ్‌లతోపాటు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 15వ రోజు కలెక్టరేట్ వద్ద కొనసాగింది. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు స్థానిక కలెక్టరేట్ వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు సొంగా సిద్దయ్య, జిల్లా కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ 2018లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా జిల్లాలో 481 మంది పని చేస్తున్నారన్నారు. తమకు రూ.25 వేల వేతనంతోపాటు రూ.15 వేలు పని ఆధారంగా ఇన్సెంటివ్ ఇస్తున్నారని, అయితే గత ఎనిమిది నెలలుగా ఇన్సెంటివ్ నిలుపుదల చేశారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలని, నిలుపుదల చేసిన పిఎఫ్‌ను పునరుద్ధరించాలని, క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. నిర్దిష్టమైన జాబ్‌చార్ట్ అందించాలని, ఎఫ్ఆర్ఎస్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కె.ప్రసన్న, కరుణ, రేష్మ, వెంకటకృష్ణ, రమేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

భానుడి భగభగలు

అల్లాడుతున్న జనం

ముదినేపల్లిలో నిర్మానుష్యంగా మారిన జాతీయ రహదారి

ప్రజాశక్తి – ముదినేపల్లి

రెండు రోజులుగా భానుడు భగభగలాడుతున్నాడు. ఉదయం ఏడు గంటలకే సూర్యుడు తన ప్రతాపం చూపుతున్నాడు. దీంతో గ్రామీణ ప్రాంత జనం అల్లాడుతున్నారు. ఎండ తీవ్రత రోజురోజుకీ పెరుగుతుండటంతో జనం నానావస్థలు పడుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు, వృద్ధులు, రోగులు, చంటి పిల్లలు అల్లాడుతున్నారు. దీనికితోడు అనధికార విద్యుత్ కోతలు విధించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేడిమికి తోడు వడగాల్పులు వీయడంతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎప్పుడు రద్దీగా ఉండే ముదినేపల్లిలోని జాతీయ, రాష్ట్రీయ రహదారులు మధ్యాహ్నం వేళ నిర్మానుష్యంగా మారాయి. ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది. సాయంత్రం ఐదు గంటల తర్వాతే ప్రజలు ఇళ్లలో నుంచి బయటికి వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. ఎండ తీవ్రత కారణంగా బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య కూడా బాగా తగ్గింది. ఉదయం 10 గంటల్లోపు, సాయంత్రం నాలుగు గంటల తర్వాతే ప్రజలు బస్సుల్లో, ద్విచక్ర వాహనాల్లో రాకపోకలు సాగిస్తున్నారు. మరో పది రోజుల్లో రోహిణి కార్తె వస్తుండటంతో ఇప్పుడే ఎండలు మంట పుట్టిస్తుంటే రోహిణి కార్తె నాటికి ఎండల పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళన ప్రజల్లో నెలకొంది.

పోలవరంలో ఈదురు గాలులు, వర్షం

విరిగిపడిన చెట్ల కొమ్మలు, ఎగిరిపోయిన ఫ్లెక్సీలు

ప్రజాశక్తి – పోలవరం

ఈదురు గాలులకు ఎగిరిపడిన ఫ్లెక్సీలు

మండలంలో సోమవారం సాయంత్రం ఈదురుగాలులతో వడగండ్ల వర్షం కురిసింది. ఈదురు గాలులకు ఏటిగట్టు సెంటర్లో పలు రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు ఎగిరిపోయాయి. తహశీల్దారు కార్యాలయానికి వెళ్లే మార్గంలో రోడ్డుపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. చెట్ల కొమ్మలు పడిన ప్రాంతంలో టైర్‌పంక్చర్ షాపు ఉంది. అయితే ఆ షాపు నిర్వాహకులు అప్రమత్తంగా ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. వర్షపునీరు వెళ్లే మార్గం లేక పోలవరం ప్రభుత్వ సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రం వద్ద రోడ్డుపై అడుగు ఎత్తున నీరు నిలిచింది. దీంతో రోగులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు.

అర్జీలు బాధ్యతాయుతంగా పరిష్కరించాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీలు 258

ప్రజాశక్తి – ఏలూరు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, ఏలూరు ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి ఎం.ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.భాస్కర్, శ్రీనివాసరావు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం 258 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందిన ప్రతి అర్జీకీ అర్థవంతమైన సమాధానమిచ్చి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అందిన అర్జీల్లో కొన్ని..

కలిదిండి మండలం కొచెర్ల గ్రామ నివాసి దాసరి వరహాలు తన భూమిని పక్కవారు ఆక్రమించుకున్నారని, అధికారులు విచారించి తిరిగి తన భూమిని ఇప్పించాలని అర్జీ అందజేశారు. భీమడోలుకు చెందిన పలువురు ఎంపిటిసిలు అర్జీనిస్తూ ఎంపిటిసి సభ్యులకు గౌరవ వేతనం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీల బకాయి వేతనాలు విడుదల చేయాలి

డ్వామా పీడీకి వ్యకాస వినతి

ప్రజాశక్తి – ఏలూరు అర్బన్



డ్వామా పీడీకి వ్యకాస నేతలు

పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం డ్వామా పీడీ వెంకట సుబ్బారావుకు వ్యకాస నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లా డుతూ ఉపాధి కూలీలు పని చేస్తున్న ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే రెండు నెలలు కావొస్తున్నా పని చేసిన కూలీలకు సకాలంలో వేతనాలు ఇవ్వలేదని మండిపడ్డారు. మరోపక్క ఉపాధి కూలీలకు చట్టప్రకారం 15 రోజులకు ఒకసారి వేతనం, పే స్లిప్ ఇవ్వాలని, చట్టంలో ఉన్నా దానిని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు టెంట్, మంచినీరు, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించడం లేదని విమర్శించారు. ఏడేళ్ల క్రితం ఇచ్చిన పనిము ట్లతోనే నేటికీ పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. కూలీలకు ఇవ్వాల్సిన రవాణా ఛార్జీలు నేటికీ అందలేదన్నారు. చట్టప్రకారం అందరికీ సమాన వేతనం అని చెబుతూ వేతనాల విషయంలో వివక్ష చూపుతున్నారని విమర్శించారు. ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం, మరోపక్క ఉపాధి హామీ చట్టానికి కేంద్రంలో నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20న దేశవ్యా ప్తంగా ఉపాధి పనులు బంద్ చేయడం జరుగుతుం దన్నారు. ఉపాధి పనుల్లో కూలీలకు రూ.600 వేతనం, 200 రోజులు పనులు కల్పించాలని, పేస్లిప్, వేతనం 15 రోజులకు ఒకసారి కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో అవినీతి, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. ఒకపక్క వ్యవసాయ పనులు లేక కూలీలు అల్లాడుతుంటే, మరోపక్క ఉపాధి పనులు చేసిన కూలీలకు వేతనాలు సకాలంలో విడుదల చేయకపోవ డంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పేదలకు, వ్యవసాయ కూలీలకు, ఉపాధి కూలీలకు ఇవ్వాల్సిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నేతలు అస్కర అప్పలస్వామి, వీర్రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మూతపడుతున్న ప్రాథమిక విద్య వారధులు!

కనుమరుగుకానున్న యుపి పాఠశాలలు

ప్రజాశక్తి – మండవల్లి

భైరవపట్నం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల

జాతీయ విద్యా విధానం 2020 రాష్ట్రంలో విద్యా విధానాన్ని చిన్నాభిన్నం చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. పాలకుల వైఖరి ఎలా ఉన్నప్పటికీ అధికారుల నిరంకుశ ధోరణితో మాత్రం తాము అనుకున్నది అమలు జరగాల్సిందే అనే భాసిజంతో గత నాలుగేళ్లుగా విద్యా వ్యవస్థ అనేక అవతారాలు మార్చుకుంటుంది. పోనీ వాటిల్లో అయినా ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడిలో పడుతుందా అంటే సంవత్సరంలోనే పతనపైపోయి ప్రయివేటీకరమైన ఆశ్చర్యం లేదని విద్య నిపుణులు తెలుపుతున్నారు. వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరంచెల విద్యా విధానం స్థానంలో కూటమి ప్రభుత్వం మొదట్లో అయిదంచెల విద్యా విధానమని తెలిపి చివరకు తొమ్మిది అంచెల విధానంలోకి రూపాంతరం చెందింది. అందులో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాలలు ఇంచుమించుగా కనుమరుగు కానున్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 479 పైగా ప్రాథమికోన్నత పాఠశాలలు గతంలో ఉండేవి. ప్రస్తుతం ఈ విధానం వల్ల కేవలం పదుల్లోనే ఉండే అవకాశం ఉంది. దీంతో పెద్దఎత్తున డ్రాపావుట్లు పెరిగే అవకాశం కూడా ఉంది.

సర్వశిక్ష అభియాన్ స్కీమ్‌తో...

2001లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఎస్‌సిఎస్‌ఎ పథకంతో ప్రతి కిలోమీటర్‌కు ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు యుపి పాఠశాల ప్రతి ఐదు కిలోమీటర్లకు ఒక హైస్కూల్ ఏర్పాటు చేశారు. ఆరు నుంచి 14 ఏళ్ల వయస్సు గల పిల్లలందరూ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడంతో డ్రాపావుట్ల నిష్పత్తి మరీ ముఖ్యంగా బాలికల డ్రాపావుట్లు గణనీయంగా తగ్గింది. ప్రతి మండలానికి కనీసం 20కు పైగానే యుపి పాఠశాలలు ఏర్పడ్డాయి. 2009లో సక్సెస్ పాఠశాలల పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం యుపి పాఠశాలలను సమీపంలోని హైస్కూల్లో కలపడంతో కొంతమేర యుపి పాఠశాలలు తగ్గాయి. అది మొదలుకొని ఏదో ఒక సాకుతో స్కూళ్లను తగ్గించుకుంటూ వస్తున్నారు. జిఒ నెంబర్ 117తో 93 రోలు తక్కువగా ఉంటే ఎస్ఎలను గత ప్రభుత్వం తీసివేయగా యుపి పాఠశాలలో గణనీయంగా రోల్ తగ్గడంతోపాటు డ్రాపావుట్లు పెరిగాయని గణంకాలు తెలుపుతున్నాయి. కూటమి ప్రభుత్వం అయితే ఏకంగా వాటి వ్యవస్థనే రద్దు పరుస్తుంది. వందల సంఖ్యలో మూసివేసి ఒకట్ల సంఖ్యలో యుపిలను అప్‌గ్రేడ్ చేసి ఉన్నత పాఠశాలలుగా మారుస్తుంది. దీంతో గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా ప్రభుత్వం దీనిని పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

సరైన ప్రాతినిధ్యం లేకపోవడమే..

విధాన పరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన పాలకులకు కచ్చితమైన సమాచారం అధికారులు, సంఘాలు తెలపడం లేదని కొంతమంది ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. ప్రభుత్వం మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ఫీల్డ్ స్థాయిలో ఈ విధంగా పోస్టులు కుదిస్తూ పోతే డిఎస్‌సి భర్తీ ఎలా సాధ్యమని కూడా తెలుపుతున్నారు. యుపి పాఠశాలల మూసివేతతో అనేకమంది ఎస్ఎలు, ఎస్‌జిటిలు సర్ప్లస్‌గా మిగిలిపోతుండగా వీరు సర్దుబాటు కష్టమని భావిస్తున్న తరుణంలో ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు, డిఎస్‌సి ద్వారా పోస్టుల భర్తీ ఎలా సాధ్యపడుతుందని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంఘాలు సరైన ప్రాతినిధ్యం చేసి గ్రౌండ్‌స్థాయిలో తలెత్తే సమస్యలు పాలకుల దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. కొంతమంది ఎంఇఒల అత్యుత్సాహంతో వాస్తవ పరిస్థితులు చూడకుండా ఎక్కువ రోల్ ఉన్న కూడా యుపి పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా డిగ్రేడ్ చేయడంతో ఆయా పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోనున్నాయి. అదేమని అడిగితే ఉన్నతాధికారులు ముసేయమన్నారని తెలపటం గమనార్హం. కైకలూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్క యుపి పాఠశాల కూడా లేకపోవటంతో ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే నాలుగు నుంచి ఏడు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుంది. దీంతో బాలికల డ్రాపావుట్లు భారీగా పెరిగే అవకాశం ఉందని విద్యా నిపుణులు తెలుపుతున్నారు. కేవలం నియోజకవర్గ వ్యాప్తంగా ఎనిమిది యుపి పాఠశాలలు అప్‌గ్రేడ్ కాగా 30కి పైగా యుపి పాఠశాలలు డి గ్రేడ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని చోట్ల యుపి పాఠశాలలు కొనసాగించడంతో పాటు వాటికి స్కూల్ అసిస్టెంట్లు కూడా కేటాయించడంతో యుపిలు తీసేసిన చోట ఆయా క్యాచ్‌మెంట్ ఏరియాలో గ్రామస్తులు, పీసీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం హెచ్ఎం, ఎస్ఎంసి ఛైర్మన్ సంతకాలతో, ఎంఇఒల ఇష్టాలతో పాఠశాలలు ఏ విధంగా మూసేశారని ప్రశ్నిస్తున్నారు. హెచ్ఎంలు, ఎంఇఒలు కొంతకాలం ఉండి వెళ్లిపోతారని, పాఠశాలను, మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయటం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వీటిని పున:పరిశీలించి యుపి పాఠశాలలు కొనసాగేలా చూడాలని తల్లితండ్రులు కోరుతున్నారు. ఆ మధ్యకాలంలో వచ్చిన సినిమా డైలాగ్ ప్రస్తుత విద్యా శాఖలో తీసుకున్న నిర్ణయాలకు కరెక్ట్‌గా సరిపోతుందని పలువురు అంటున్నారు. "చచ్చిపోతే ముఖ్యమంత్రి అవుతావు కానీ చంపితే ముఖ్యమంత్రి ఎలా అవుతావు ఇంత చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యావు" అని. అలాగే విద్యావ్యవస్థను బాగు చేయాలంటే యుపి పాఠశాలలు కొనసాగిస్తూ అందుకు సరిపడా సబ్జెక్టు టీచర్లను ఇవ్వాలని, పాఠశాలలు మూసివేస్తేనో లేక డౌన్ గ్రేడ్ చేస్తే వ్యవస్థ ఎలా మెరుగుపడుతుందో పాలకులు అధికారులు తెలియచెప్పల్సిన అవసరం ఉంది.

కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వండి మహాప్రభో

కలెక్టరేట్ ఎదుట హిందూ మాస్టిన్ సామాజిక తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ధర్నా

ప్రజాశక్తి – ఏలూరు అర్బన్

ధర్నా చేస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

మాకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వండి మహాప్రభో అంటూ మండవల్లి గ్రామంలోని హిందూ మాస్టిన్ సామాజిక తరగతికి చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. మా చదువులు కాపాడండి.. మా భవిష్యత్తును రక్షించండి అంటూ నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ వెట్రిసెల్వికి వినతిపత్రం అందించారు. కుల ధ్రువీకరణ పత్రాల మంజూరుకు చర్యలు చేపట్టాలని ఆమె ఆర్‌డిఒకు ఆదేశాలు జారీ చేశారు. తొలుత జరిగిన ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గత 80 ఏళ్లుగా మండవల్లిలో హిందూ మాస్టిన్ షెడ్యూల్ సామాజిక తరగతికి సంబంధించిన వంద కుటుంబాలకు పైగా కూలి పనులు, ఇతర వృత్తులు చేసుకుంటూ జీవిస్తున్నారని చెప్పారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో ఉండగా గుడివాడ ఆర్‌డిఒ హిందూ మాస్టిన్ షెడ్యూల్ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారని గుర్తు చేశారు. జిల్లాల పునర్విభజన తర్వాత కైకలూరు నియోజకవర్గం ఏలూరు జిల్లా పరిధిలోకి వచ్చిన నాటి నుంచి వీరికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు చదువులకు, వివిధ ప్రభుత్వ పథకాలు పొందేందుకు వీలు లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ మాస్టిన్ షెడ్యూల్ కుల ధ్రువీకరణ పత్రాల మంజూరుకు చర్యలు చేపట్టి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధితుడు బి.రాముడు మాట్లాడుతూ హిందూ మాస్టిన్ షెడ్యూల్ సామాజిక తరగతికి చెందిన తమకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయకపోవడం వల్ల నష్టపోతున్నామని, ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి కూలి పనులు చేసుకుంటూ పిల్లలను చదివించుకుంటున్నామని, మాకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుద్ధల చంటి, బుద్ధల అస్మిత, ఎన్.రిషిత, బి.వెంకటరమణ, ఎన్.తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కోసమే మాక్ డ్రిల్

ప్రజాశక్తి - ఏలూరు

శత్రుదాడి జరిగినపుడు సంసిద్ధతను అంచనా వేసేందుకు ఈ నెల 13వ తేదీ మంగళవారం ఉదయం పది గంటలకు భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో భద్రతా మాక్ డ్రిల్ నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఇందులో భాగంగా ఈనెల 13వ తేదీ మంగళవారం కలెక్టరేట్, ఏలూరు రైల్వే స్టేషన్ లో భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపదమిత్ర వాలంటీర్లను కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జెడ్పి సిఇఒను కలెక్టర్ ఆదేశించారు.

ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనకు చర్యలు

ప్రజాశక్తి - ఏలూరు

నాటుసారా తయారీ, అమ్మకాలు సంపూర్ణంగా స్వస్తిపలికిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే చర్యలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నాటుసారా తయారీని విడిచిపెట్టినవారికి ఉపాధి కార్యక్రమాలు నిర్వహణపై ఎక్సైజ్, వివిధ సంక్షేమ శాఖ అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా గుర్తించిన అర్హులైన వారికి ప్రత్యమ్నాయంగా ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నాటుసారా తయారీదారుల్లో ప్రత్యమ్నాయ జీవనోపాధి కల్పించి మార్పు తీసుకురావాలని నవోదయం-2.0 భాగంగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కృషి చేస్తుందని ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ తెలిపారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు. ఈ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుని ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని ఆయన సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

ఆదివాసీ హక్కులకై పోరాడిన గంగులు

వర్థంతి కార్యక్రమంలో ప్రముఖులు

బుట్టాయగూడెం :ఆదివాసీ హక్కుల సాధనకు పోరాడిన సోయం గంగులు 74వ వర్థంతి కార్యక్రమాన్ని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు అడవుల మీద భూములు మీద రక్షణ కల్పించాలని, అలాగే నైజాం నవాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన యోధుడు గంగులు అని కొనియాడారు. సోయం గంగులును నేటితరం ఆదివాసీలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకురాలు బుల్లెమ్మ, సోయం శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న రామకృష్ణ, తదితరులు

గన్నికి ఎంఎల్ఎ రోషన్‌కుమార్ శుభాకాంక్షలు

చింతలపూడి :డిసిసిబి, ఆప్కాబ్ ఛైర్మన్‌గా నియామితులైన టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులును భీమడోలులోని ఆయన స్వగృహం వద్ద చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్ కుమార్ సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు చింతలపూడి నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి, నియోజకవర్గంలోని నాలుగు మండలాల ముఖ్య నాయకులు ఉన్నారు.

తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

ఎంపిడిఒ బసవరాజు అచ్యుత సత్యనారాయణ

ప్రజాశక్తి - ముసునూరు

ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా అందరికీ తాగునీటి సదుపాయం కల్పించాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపిడిఒ బసవరాజు అచ్యుత సత్యనారాయణ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 16 గ్రామపంచాయతీ కార్యదర్శులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ సచివాలయ సిబ్బంది హాజరు సక్రమంగా ఉంటుందా లేదా అనే విషయాన్ని గమనించాలన్నారు. వారు సచివాలయ పనులు చేసుకుంటూ వేరే ఇతర పనులు చేస్తున్నారా అనేది పరిశీలించారు. ఉపాధి హామీ చట్టం ద్వారా పలు గ్రామాల్లో పశువులకు నీటి తొట్టెలు నిర్మాణం చేపట్టగా, అవి పూర్తి చేసి త్వరతగతిన ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. పిజిఆర్ స్ సర్వే, ఆధార్ సర్వే ఆయా సచివాలయ సిబ్బంది ద్వారా పూర్తి చేయాలని, గ్రామ సచివాలయాల్లో కాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్లు, భూ పాస్ పుస్తకం వంటి ఆన్‌లైన్ విభాగాల ద్వారా వచ్చే నగదు ఏరోజుకారోజు ప్రభుత్వ ఖాతాకు జమ చేస్తున్నారా లేదా ఎంక్వైరీ చేయాలన్నారు. ఎక్కడైనా తప్పులు జరిగిన చోట మళ్లీ జరగకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు గ్రామంలో జరుగుతున్న పనుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ శామ్యూల్, పంచాయతీ కార్యదర్శులు నీరజ నాయుడు, కె.సుజాత, శ్రీనివాస చౌదరి, ఆరేపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా పల్లా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుక

ద్వారకాతిరుమల :మండలం మారంపల్లి గ్రామంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు సోమవారం బిసి మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మండలాధ్యక్షులు లంకా సత్యనారాయణ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుట్టాయగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు కేత గౌరీశ్వరరావు, జాజులకుంట గ్రామ పార్టీ అధ్యక్షులు సాయల రమేష్, బిసి మండల నాయకులు మట్టపర్తి రూపేష్‌కుమార్, మట్టా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

టి.నరసాపురం :రైతులకు 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు అందిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి బి.సుమలత సోమవారం విలేకర్లకు తెలిపారు. మండలంలో ప్రతి రైతు సేవ కేంద్రంలో పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలో మొత్తంగా జనుము 189 క్వింటాలు, జిలుగు 20 క్వింటాలు, పిల్లి పెసర పది క్వింటాలు, పిడిఎంఎస్ 175 కిట్లు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

నేరాలు - ఘోరాలు

బైక్ అదుపుతప్పి ఒకరు మృతి

మరొకరికి గాయాలు

కుక్కునూరు :బైక్ అదుపుతప్పిన ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయాలపాలయ్యారు. ఈ ఘటన మండల పరిధిలోని బంజరగూడెంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... ఛత్తీష్‌గఢ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు నంద, మహమ్మద్ సల్మాన్ మండలంలోని లచ్చిగూడెంలో ఉన్న తమ బంధువుల ఇంటికి సోమవారం ఉదయం బైక్‌పై బయలుదేరారు. బంజరగూడెం సమీపంలోని మలుపు వద్దకు వచ్చేసరికి బైక్ అదుపుతప్పి పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నంద (35) అక్కడికక్కడే మృతి చెందాడు. మహమ్మద్‌సల్మాన్ గాయాలపాలయ్యారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మహమ్మద్‌సల్మాన్‌ను అమరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. నంద మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

భర్త కన్పించడంలేదని భార్య ఫిర్యాదు

జీలుగుమిల్లి :భర్త కనిపించడం లేదని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని దర్భగూడెం గ్రామానికి చెందిన ఇంగుర్తి రాజేష్ ఆరు రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రాధాకృష్ణ తెలిపారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఉన్నత విద్య అందించడమే లక్ష్యం

శ్రీచలపతి కాలేజీ డైరెక్టర్, ఛైర్మన్ నాగార్జున

శ్రీచలపతి కళాశాల

నాగార్జున

ప్రజాశక్తి - ఏలూరు

ప్రతిఒక్కరూ ఉన్నత విద్య అభ్యసించాలనే లక్ష్యంతో శ్రీచలపతి కాలేజీ (డిస్టెన్స్ ఎడ్యుకేషన్) ముందుకు దూసుకుపోతుందని కళాశాల డైరెక్టర్, ఛైర్మన్ మళ్ల నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఏలూరులో ఈ కాలేజీని 2005లో ప్రారంభించినట్లు చెప్పారు. దూర విద్య ద్వారా బిఎ. బికాం, బిఎస్‌సి, ఎంఎ, ఎంకాం, ఎంఎస్‌సి, ఎంబిఎ, లైబ్రేరియన్ కోర్సులు ఈ కాలేజీలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాలేజీకి వెళ్లి ఉన్నత విద్య అభ్యసించలేనివారికి శ్రీచలపతి కళాశాల ద్వారా అభ్యసిస్తున్నారన్నారు. సమయం లేదనో, తమ పనులకు ఆటంకం కలుగుతుందనో ఎంతోమంది ఉన్నత విద్యకు దూరమవుతుండడం గమనించిన తాను ఏ ఒక్కరకూ ఉన్నత విద్యకు దూరం కాకూడదనే భావంతో శ్రీచలపతి కాలేజీని స్థాపించినట్లు చెప్పారు. దూరవిద్య ద్వారా వేలాది మందికి ఉన్నత విద్యను అందిస్తున్నామ న్నారు. పదో తరగతి, ఇంటర్ ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకునేందుకు ఈ కాలేజీలో అవకాశం కల్పించడం విశేషమన్నారు. శ్రీచలపతి కాలేజీలో విద్య అభ్యసించిన ఎంతోమంది ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడేందుకు కృషి చేశామన్నారు. కాలేజీలో చేరినవారందిరకీ ఎన్నో సూచనలు సలహాలందిస్తూ వారి అభ్యున్నతికి ఎంతగానో సహ్వాయ పడుతున్నామన్నారు. అందరికీ ఉన్నత విద్యను అందించాలనే తపనతో కాలేజీని స్థాపించి ఎంతో మంది ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

20న సమ్మె జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

ఈ నెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి పిలుపునిచ్చారు. ఈ మేరకు సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సోమవారం పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి పాల్గొని సమ్మె ప్రాధాన్యతను వివరించారు. సమ్మెలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు ఎం.జీవరత్నం, జంగ్గా రెడ్డిగూడెం సిఐటియు కార్యదర్శి ఎస్‌కె.సుభాషిణి, పట్టణ అధ్యక్షులు పి.సూర్యారావు, పట్టణ నాయకులు, వి.గోపీ, ఆటో యూనియన్ నాయకులు నాని, రాంబాబు, పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో...

పెదవేగి :ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెదవేగి మండలం పెదవేగి, రాయన్నపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ, వ్యవసాయ కార్మికుల డిమాండ్ సాధనకు మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను, ఉపాధి పనులు బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. మేధావులు, కార్మిక, కర్షక, ఉద్యోగ, కళాకారులు, విద్యార్థులు, యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొని మే 20 జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఆస్కార అప్పలస్వామి, చంటి, చౌరి, కూలీలు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం :ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయిన రాంబాబు పిలుపునిచ్చారు. కొయ్యలగూడెం మండల రైస్ మిల్, బజార్ జట్టు వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం బి.రమేష్ అధ్యక్షతన కొయ్యల గూడెం సిఐటియు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశాని కి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయిన రాంబాబు మాట్లాడారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు బి.రమేష్, కార్యదర్శి మర్రి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల :లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20వ తేదీ దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు పిలుపునిచ్చారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్ట భాస్కరరావు అధ్యక్షతన కార్మిక కర్షక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.లింగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నేతలు ధనలక్ష్మి, లలిత, నాగలక్ష్మి, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

పెదవేగిలో...

వేలేరుపాడు :20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియు సంఘాల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల జిల్లా నాయకులు కారం దారయ్య, సిఐటియు జిల్లా నాయకులు మడివి దుర్గారావు మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ధర్ముల రమేష్, ఎఐటియుసి జిల్లా నాయకులు కొవులూరి సైదా, రమాదేవి, వెంకటలక్ష్మి, ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కురిమెళ్ల శ్రీను, సిఐటియు మండల కార్యదర్శి బోగారి వెంకటేశ్వర్లు, స్విపర్ల జిల్లా నాయకురాలు పిట్టా ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'అమ్మ'కు కళానీరాజనం

ప్రజాశక్తి - ఏలూరు

ఘంటసాల స్వరపీఠం ఆధ్వర్యంలో మాతృదినోత్సవం సందర్భంగా ఏలూరులోని కానాల గురుమూర్తి కళావేదికలో 'అమ్మా! నీకు వందనం' కార్యక్రమం నిర్వహించారు. కీర్తిశేషులు ఆలపాటి కమలావతి తృతీయ సంస్మరణ కార్యక్రమంలో భాగంగా మాతృ మూర్తికి స్వర నీరాజనం కార్యక్రమాన్ని ఎస్ఎం సుభాని ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వరపీఠం గౌరవాధ్యక్షులు మారుబోయిన కోటేశ్వరరావు, అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు, జి.నీలిమ, శ్రీవల్లి, మోహనలక్ష్మి, వై.అర్జున్, లంకా వెంకటేశ్వర్లు గోవిందరాజులు తదితరులు అమ్మ ప్రేమను గుర్తుచేసేలా పలు గీతాలను ఆలపించారు. మాతృమూర్తులను సత్కరించారు. పది, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఇద్దరు విద్యార్థులకు రూ.25 వేల చొప్పున అందించారు. సత్యవతి, షేక్ రజియాలకు కుట్టు మెషిన్లు అందించారు.

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు 12వ రోజు ఎంతో ఉత్సాహంగా జరిగాయి. ముందుగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు శిక్షణా తరగతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ జి.శేషారత్నం రకరకాల నీతి కథలను భోధిస్తూ, కథల్లోని నీతిని విద్యార్థులతో చెప్పించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ కె.తరుణ్ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, ఆంగ్ల భాషా ప్రావిణ్యం గురించి క్లుప్తంగా శిక్షణ ఇచ్చారు. పజిల్ గేమ్స్, క్విజ్, ఆటలు ఆడించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ పి.శంకర్ డ్రాయింగ్ శిక్షణను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు, విటి.సందీప్‌కుమార్, ఎమ్‌డి.అస్లాంపాషా, ఎం.కనకదుర్గ, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదినేపల్లి : ముదినేపల్లి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు కొనసాగుతున్నాయి. సోమవారం విద్యార్థులచే స్టోరీ చదివించారు. మ్యూజికల్ చైర్స్ ఆడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి ఎం.శ్రీదేవి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ : పట్టణ పరిధిలోని ఎస్ఆర్ఆర్ బాలుర హై స్కూల్ ఆవరణలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు కార్యక్రమం సోమవారం ఉత్సాహంగా కొనసాగింది. గ్రంథాలయ అధికారి బిహెచ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నర్సులకు బహుమతులు

చింతలపూడి :వైద్యులు ఇచ్చే ఔషధం ఎంత ముఖ్యమో నర్సుల సేవలు కూడా అంతే ముఖ్యమని, ప్రతిఒక్కరూ సేవాభావంతో పని చేసి చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోండ్రు దేవ, గుమ్మిశెట్టి భారతి కోరారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా నర్సుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నర్సులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ నారాయణరావు, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ మహర్షి, డాక్టర్ దివ్య, నర్సింగ్ సూపరింటెండెంట్ టి.కృష్ణవేణి, ఫార్మసీ సూపర్‌వైజర్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి గోపవరం అధ్యక్షునిగా గణేష్

ప్రజాశక్తి - ముసునూరు

టిడిపి గోపవరం గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఉప్పలపాటి గణేష్‌ను ఏకగ్రీవం ఆమోదం ద్వారా తీర్మానించినట్లు టిడిపి పరిశీలకులు నక్కనబోయిన వేణు అన్నారు. మండల పరిధిలోని టిడిపి గోపవరం గ్రామ అధ్యక్షులతో పాటు పలు పదవుల ఎంపిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ మండలాధ్యక్షులు దేవినేని ధలరామ్ హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పరిశీలకులు మాధవరావు, నక్కనబోయిన వేణుల ఆధ్వర్యంలో అధ్యక్షులుగా గణేష్‌ను ఎన్నికున్నట్లు తెలిపారు.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన కొడాలి వినోద్

ప్రజాశక్తి- ముదినేపల్లి

రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను టిడిపి కైకలూరు నియోజకవర్గ కో కన్వీనర్ కొడాలి వినోద్ సోమవారం కలిశారు. ఉండవల్లిలోని లోకేష్ నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలు, ఇతర విషయాల మీద లోకేష్‌తో వినోద్ చర్చించారు.ఇందుకు మంత్రి లోకేష్ కూడా సానుకూలంగా స్పందించారని వినోద్ తెలిపారు.

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ ఎన్‌వి.రమణ

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ ఎన్‌వి.రమణ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం పిజిఆర్‌ఎస్‌లో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా లాగిన్‌లో వచ్చిన ఫిర్యాదులపై బాధితులను పిలిచి ఆమె విచారణ చేశారు. జాతీయ రహదారి విస్తరణకు ఇచ్చిన ఓ భూమికి నగదు పడకపోవడంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో పెట్టుకున్న అర్జీలకు ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఉదయ్ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ రమణ, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - ముసునూరు

బిఆర్.అంబేద్కర్ సేవలు మరువలేనివని అంబేద్కర్ సేవా ట్రస్ట్ ఛైర్మన్ పి.కిషోర్ అన్నారు. ముసునూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద అంబేద్కర్ సేవా ట్రస్ట్ కరపత్రాన్ని తహశీల్దార్ కెవి.రమణ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సేవా ట్రస్ట్ ఛైర్మన్ ప్రత్తిపాటి వరకిషోర్ అంబేద్కర్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, కొలకలూరి మోహన్‌రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - కుక్కునూరు

మండలంలో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు ఆరు నుంచి ఎనిమిది వారాలు కూలి డబ్బులు బకాయి ఉన్నాయని వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) జిల్లా సహాయ కార్యదర్శి కూరాకుల బాబూరావు తెలిపారు. సోమవారం బికెఎంయు నాయకులు కుక్కునూరు మండలం వింజరం పంచాయతీ బర్లమడుగు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.

కొయ్యలగూడెం : ఉపాధి హామీ కూలీలకు వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) ప్రధాన కార్యదర్శి కుంచె వసంతరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మండలంలో పరింపూడి గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం ఉపాధి హామీ పని ప్రదేశం వద్దకు సిపిఐ కొయ్యలగూడెం మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజులతో కలిసి ఆయన వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించాలి

ఏలూరు అర్బన్ :కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించాలని, ఇప్పటివరకు కొనుగోలు చేసిన కోకో గింజలకు కూడా అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వాల్సిందేనని, వ్యత్యాసపు ధర చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం డిమాండ్ చేసింది. ఈనెల 15వ తేదీన సోమవరప్పాడు సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న మోండలీజ్ కంపెనీ కార్యాలయం, గోడౌను వద్ద కోకో రైతుల ధర్నా నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఏలూరు అన్నే భవనంలో సోమవారం కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించకుండా కంపెనీలు కోకో రైతులను నిలువు దోపిడీ చేయడం దారుణమని విమర్శించారు.

గౌతమ బుద్ధుని బోధనలు అనుసరించాలి

మండవల్లి :నవ సమాజ నిర్మాణం కోసం గౌతమ బుద్ధుని బోధనలను అనుసరించి నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజాస్వామి పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్ఎస్.భాస్కరరావు, బిఆర్.అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.శాంతరాజు స్పష్టం చేశారు. బౌద్ధమత స్థాపకుడు గౌతమ బుద్ధుడు 2588వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంబేద్కర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కొండపల్లి రవి వరప్రసాద్, గోరింక గాంధీ, గాజులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No.2237 of 2023

Between:
Union Bank of India,
[A Govt. of India undertaking] [formerly] Andhra Bank Credit card Division rep. by its, Senior Manager Koti, Sultan Bazar, Hyderabad.
...Plaintiff.

And

Mr.Addala Satyanarayana, S/o. A. Venkata Rao, Aged about 45 years Occ: Business Prop. Dhanalakshmi Paints, 20-14-6, Chintal Doddi Rest House, Road, Dirusumarru Rd Bhimavaram-534 201-Andhra Pradesh
..Defendant.

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No.2237 of 2023 on the file of Hon'ble II Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs.1.40,967.56 pertaining to your credit card no. 6528-63xx-xxxx-7000. You are therefore directed to appear in person or through Advocate on **23-06-2025** at **10.30**a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]

M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18, Chikkadapalli, Hyderabad.
Cell:98496-66587

చేపల చెరువు లైసెన్స్ హక్కునకు
టెండరు-కం-బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, నిడమర్రు మండలం, బాబాయిపాలెం గ్రామములో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానము యొక్క హక్కు భుక్తములలో యున్న దిగువ ఉదహరించిన చేపల చెరువు 2025-26 సం॥ నుండి 2027-28 సం॥రం వరకు అనగా 3 సంవత్సరముల చేపల పెంపకం చేసుకొను లైసెన్స్ హక్కు పొందుటకు ది. 28-05-2025వ తేదీ బుధవారం ఉదయం గం॥ 11.00 లకు బావాయిపాలెం గ్రామములో శ్రీ భీమేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణము నందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున టెండర్-కం-బహిరంగ వేలం పాటలు నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

వ.సం.	భూమి ఉన్న గ్రామము	రీ.సర్వే నెం.	పరిమితి య.సెంట్లు	చెల్లించవలసిన ధరావత్తు రూ.
1	బావాయిపాలెం	304/1 304/2	0-17 6-93	60,000/-
2	"	131/2	3-34	35,000/-
3	"	475/2	1-13	15,000/-

ముఖ్య షరతులు: 1) హెచ్చు పాటదారుడు పాట పూర్తి అయిన వెంటనే ఒక సంవత్సరము శిస్తు మొత్తము దేవస్థానం వార్కి చెల్లించు నిర్ణయం. 2) హెచ్చు పాటదారుడు మొదటి సం॥రం శిస్తు 10% పెంపుదల చేసి రెండవ సం॥రం శిస్తు చెల్లించు నిర్ణయం మరియు రెండవ సం॥రం శిస్తు 10% పెంపుదల చేసి మూడవ సం॥రం శిస్తు చెల్లించు నిర్ణయం. 3) మిగిలిన పాట షరతులు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిని అడిగి తెలుసుకొనవలెను.

ఇట్లు
గ్రామం: బావాయిపాలెం
తేది. 10-05-2025
కొమ్మిరెడ్డి సూర్యనారాయణ
కార్యనిర్వహణాధికారి

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM - HONOURABLE VII ADDL, DISTRICT JUDGE -CUM- FAMILY COURT WEST GODAVARI DISTRICT AT ELURU
M.V.O. P. No.369/2024

Between:
Daraboina Swarna Latha and another
...Petitioners

And

Y.Tirupathi Rao and others
...Respondents

To: R6. Sri. Daraboina Chinna Rao @ Kiran Kumar S/o.Cheti Ram aged 50 Years, Properties R/o.SC Colony, Yellandu Village and Mandal, Bhadradri Kothagudem District, Telangana State-507123 KJCJC.

The 6th respondent shall be present before the Hon'ble court on **30-06-2025** at about 10:00 AM personally or through an advocate and to file if any counter in the above OP, otherwise ex-party orders will be passed against you in the above matter.

As per the orders of the Hon'ble 7th Additional District Judge Eluru dated 06-05-2025 please be published the above matter in your daily paper.

Date of Hearing:30-06-2025

Dr.Eluru Venkateswara Rao
Eluru Advocate, Eluru
Dt:10-05-2025 Cell:9440188677

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM - HONOURABLE V ADDL, DISTRICT JUDGE -CUM- WOMEN COURT WEST GODAVARI DISTRICT AT ELURU
M.V.O. P. No.38/2025

Between:
Koduru Jyothi and 3 others
...Petitioners

And

Keshav D Vadher and others
...Respondents

To: **R1.** Sri. Kesha V D Vadher, S/o.Devabhai Vadher, Male, aged 41 years, Driver of Lorry Bearing No. GJ 36 V 3357, R/o Aayarvadi Ranava Porbandar City and District, Gujarat State-360545.

The 1st respondent shall be present before the Hon'ble court on **18-06-2025** at about 10:00 AM personally or through an advocate and to file if any counter in the above OP, otherwise ex-party orders will be passed against you in the above matter.

As per the orders of the Hon'ble 5th Additional District Judge Eluru dated **02-05-2025** please be published the above matter in your daily paper.

Date of Hearing:18-06-2025

Dr.Eluru Venkateswara Rao
Eluru Advocate, Eluru
Dt:10-05-2025 Cell:9440188677

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM - HONOURABLE V ADDL, DISTRICT JUDGE -CUM- WOMEN COURT WEST GODAVARI DISTRICT AT ELURU
M.V.O. P. No.37/2025

Between :
Dintakurthi Naga Durga Prasad
...Petitioner

And

Yarlagadda Ram Bhupal Gowd and others
...Respondents

To: **R2.** Smt.Sannala Bhavani W/o Rama Krishna, Female, aged not known, Owner of APSRTC Hired Bus Bearing No. AP 16 TF 8883, R/o D.No.5/216, Javvarupeta, Machilipatnam, Krishna District, AP-521001.

The 2nd respondent shall be present before the Hon'ble court on **20-05-2025** at about 10:00 AM personally or through an advocate and to file if any counter in the above OP, otherwise ex-party orders will be passed against you in the above matter. As per the orders of the Hon'ble 5th Additional District Judge Eluru dated **09-05-2025** please be published the above matter in your daily paper.

Date of Hearing:20-05-2025

Dr.Eluru Venkateswara Rao
Eluru Advocate, Eluru
Dt:10-05-2025 Cell:9440188677

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION) GUDIVADA
Debtor Insolvency Petition No. 4/2025

Between :
Sonti Veera Babu, S/o Nagendra Rao, Age 34 yrs. Relatives Protection, R/o Ward No.31, Backside Sri Durga Temple, Near Dhaniyala Peta Canal, Gudivada, Krishna District, Cell No. 9160700999 ... Petitioner

AND

1) Polavarapu Subbaiah, S/o Not known, age 50 yrs, Business, R/o Chevuru (V), Mudinepalli (Mdl), Eluru District. Cell No. 9492708912.
2) Mohammad Noor, S/o Late Gouse, age 55 yrs, Business, R/o Valivarthipadu (V), Gudivada Rural Mandal, Krishna District, Cell No. 92486 22581.
3) Indian Oil Petrol Bunk, rep by its Proprietor Paturi Anjaiah at Chevuru, age 60 yrs, Business, R/o Chevuru (V), Mudinepalli Mdl, Eluru District. Cell No. 9247155198.
4) Sai Pavan Aqua Feeds & Needs, rep by its Proprietor Kosuri Raviraju at Singarayapalem, age 45 yrs, Business, R/o Singarayapalem (V), Mudinepalli (Mdl), Eluru District cell No. 960366333
5) Raviteja Aqua Traders, rep by its Proprietor Gudivalli Raviteja at Kothapalli, age 42 yrs, Business, R/o Kothapalli (V), Mudinepalli (Mdl), Eluru District. Cell No. 9100681516 ..... Respondents

ఈ నెంబరులో పిటీషనర్ Debtor IP లో జనరల్ నోటీసు నిమిత్తం ది. 10-7-2025వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ ఎవరికైనా ఆక్షేపణలుగానీ వున్న యెడల పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 10-7-2025

ఇట్లు
Katta Balakrishna,
గుడివాడ. **Advocate, Gudivada**
Cell No. 7093420723.